# తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష

## (Telangana State Teacher Eligibility Test) - 2016

## అభ్యర్థులకు సూచనలు

- ముందుగా http://tstet.cgg.gov.in లాగిన్ అయ్యి Information Bulletin download చేసికొని క్షుణ్ణంగా చదవండి.
- కావలసిన అర్హతలు ఉంటే ఫీజు చెల్లించండి.

**ఫీజు చెల్లించుటకు సూచనలు:**

- వెబ్‌సైట్‌లో Payment Button మీద క్లిక్ చేయండి.
- తదనంతరము ఫీజు చెల్లించుటకు మీ పేరు, పుట్టినతేది మరియు మొబైల్ నంబర్ లాంటి వివరాలు నమోదుచేయండి.
- పేమెంట్ గేట్‌వే ద్వారా రూ:200/– ఫీజు చెల్లించండి (పేపర్ I కైనా, పేపర్ II కైనా, రెండింటికైనా).
- ఫీజు ఆమోదింపబడిన తరువాత వచ్చే 'జర్నల్‌నెంబర్' ను తప్పనిసరిగా భద్రపరుచుకోండి. ఎందుకనగా తదుపరి ప్రక్రియ పూర్తిగా జర్నల్ నెంబర్ ద్వారనే జరుగును.

**దరఖాస్తు నింపుటకు సూచనలు:**

- దరఖాస్తు నింపుటకు ముందుగా ఒక తెల్లకాగితంపై పాస్‌పోర్టు సైజు ఫోటోను అతికించి దాని క్రింది భాగంలో బ్లాక్ పెన్నుతో సంతకము చేసి సిద్ధంగా ఉంచుకొండి.
- ఫోటో మరియు సంతకము వచ్చే విధంగా 50 కె.బి. పరిమాణములో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయుటకు సిద్ధంగా ఉంచుకోవాలి.
- వెబ్ సైట్‌లో లాగిన్ అయ్యి అప్లికేషన్ బటన్ పై క్లిక్ చేయండి. జర్నల్ నెంబర్, ఫీజుకట్టిన తేది, పుట్టినతేది మొ॥ వివరాలను నమోదు చేసి, స్కాన్ చేసి ఉంచుకున్న ఫోటోను అప్‌లోడ్ చేసిన పిదప అప్లికేషన్ కనబడుతుంది.
- అప్లికేషన్‌లో మీ వివరాలను తప్పులు లేకుండా ఒకటి తరువాత ఒకటి నమోదు చేయండి.
- విద్యార్హతల ఆప్షన్‌లు పేపర్ I మరియు పేపర్ IIకు ఎన్నుకునే ముందు ఎడమవైపు ఎరుపు రంగులో ఇవ్వబడిన సూచనలు, చదివి మీ అర్హతలకు సరైన దానిని ఎన్నుకోండి.
- **స్పష్టతకొరకు మరోసారి క్రింద వివరించడం జరిగింది.**
- పేపర్ I కు సంబందించిన విద్యార్హతల్లో రెండు ఆప్షన్లు ఉన్నాయి. తేది 23.12.2015 కు ముందే D.Ed./ DEl.Ed/D.Ed Spl Education pass అయినవారు లేదా కోర్సులో చేరి చివరిసంవత్సరము చదువుచున్నవారు ఆప్షన్ (ii) ఎన్నుకొనండి. లేనిచో ఆప్షన్ (i) ఎన్నుకొనండి.
- పేపర్ II కు సంబంధించిన విద్యార్హతల్లో 4 ఆప్షన్లు ఉన్నాయి. తేది:23.12.2015 కు ముందు B.Ed/ B.Ed Spl. Ed. పూర్తి చేసినవారు లేదా కోర్సులో చేరి చివరి సంవత్సరము చదువుచున్నవారు ఆప్షన్ (ii) ఎన్నుకొనండి. లేనిచో ఆప్షన్ (i) ఎన్నుకొనండి. 4 సం॥ల BA.Ed., B.Sc.Ed చేసినవారు ఆప్షన్ (iii) ఎన్నుకోవాలి. పండిత ట్రైనింగ్ కోర్సు చేసిన అభ్యర్థులు ఆప్షన్ (iv) మాత్రమే ఎన్నుకోవాలి.

- పూర్తి వివరాలు నమోదు చేసిన తరువాత Preview బటన్ నొక్కాలి. వివరాలు అసంపూర్తిగా ఉంటే నింపవలసిన వివరాలు మానిటర్‌పై కనబడతాయి. వివరాలను నింపి మళ్ళీ Preview బటన్ నొక్కండి.
- Previewలో కనబడిన వివరాలన్నింటినీ సరిచూసుకోవాలి. ఒకవేళ సరిగా లేనట్లైతే Edit బటన్ నొక్కి సరిచేయండి.
- **అన్ని వివరాలు సరిగా నింపామని నిర్ధారించుకొన్న తరువాత మాత్రమే Submit బటన్ నొక్కండి.** ప్రింట్ తీసుకొని భద్రపరుచుకొండి.

**ఒకసారి Submit Botton నొక్కిన తర్వాత మళ్ళీ Edit అవకాశం ఉండదు.**